శిలాకాంత శతకము

S|No 285

13244

31 MAY 1910
GODAVARI.
REGISTERED
13 JUN 1910
MADRAS.

# సీతాకాంతశతకము.

Sl no 285

ఇయ్యది

కొమ్మాలపాటి సూర్యాఖ్యకవితిలకునిచే
రచియింపఁబడినది.

మొదటికూర్పు 1,000.

కాకినాడ,

శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాలలో పులుగుర్త
వెంకటరత్నముచే ముద్రింపఁబడి, కొమ్మాలపాటి
శ్రీరంగదాసుచే కాకినాడలో బ్రకటింపఁబడియె

1910.

కాపీరైట్ రిజస్టర్డు.] [ వెల 2 అణాలు.

హరిః ఓం

శ్రీగురుభ్యోనమః.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ

# సీతాకాంతశతకము.

ఇయ్యది

శ్రీమద్భగవద్భక్తులకెల్లర కత్యంతోపయుక్తంబుగ నుండునటుల
గుంటూరు జిల్లా నర్సారావుపేట తాలూకా కొమ్మాలపాటి
గ్రామవాస్తవ్యుండును శుక్లయజుర్వేదియు శ్రీవత్సగోత్రో
ద్భవుండును శ్రీరామచరణధ్యానపరాయణుండు నగు

కొమ్మాలపాటి గుర్వాఖ్యకవితిలకునిచే

రచియింపఁబడి

ఏతత్కవిపౌత్రుండును పట్టాభిరామదాసపుత్రుండును నగు
శ్రీగంగదాసాహ్వయునిచే ప్రకటింపఁబడియె.

శ్రీమత్తుల్యాసాగరతీర జగన్నాథపుర నివాసులగు
బ్రహ్మశ్రీ జయంతి భావనారాయణకవివరునిచే
పరిష్కరింపఁబడినది.

కాకినాడ,

శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాలలో
ముద్రింపఁబడియె.



కోదండరామస్వామి.

శ్రీ

# సీతాకాంతశతకము.

శా॥ శ్రీయుష్మద్భక్తమనోనిశాంత పృథుదాక్షిణ్యాంచితస్వాంత పూ
ర్వామర్త్యవ్రజహాంత భవ్యగుణజాలాక్రాంత దుర్మార్గస్వ
స్తోమధ్వాంతమహాంశుమంత ఘనతేజోవంత సర్వామరో
ద్దామారామవసంత భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౧

మ॥ ప్రతివీరోగ్రకృతాంత దాంతప్రణతబ్రహ్మేశ్వరానంత మా
నితసానుప్రసరానుగంత భువనోన్మేషక్రియానంత వ
ర్తితవేదాంత నితాంతశాంత పరమశ్రీమంత నిశ్చింత సం
తతకౌతూహలవంతభద్రగిరి సీతాకాంతరామప్రభో॥ ౨

శా॥ సీతారామసలక్షణోజ్వలసునాసీరోపలశ్యామసా
కేతాంచత్పురరత్నధామ జయలక్ష్మీకామకేలాలసం
జాతాప్తాన్వయదుగ్ధవారినిధిభాస్వత్పూర్ణిమాసోమదు
ర్గతేయాళివిరామభద్రగిరిసీతాకాంతరామప్రభో. ౩

మ॥ ధరణీవల్లభసార్వభౌమపృథుమేధావైభవోద్దామభా
సురకోట్యర్కసమానధామకనకక్షోణీధరస్థేమసు
స్థిరకారుణ్యగుణాభిరామవిజయశ్రీరామశీతకుమా
ఘాప్రతిమతనామభద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౪

మ॥ అరిసంహారనతాబ్జజప్రముఖయోగాహారమానీంద్రశే
ఖరహృత్సౌధవిహారచారుతరముక్తాహారదంతావళే.
శ్వరపీడాపరిహారకోమలతనూసౌందర్యజిన్మారమం
దరధాత్రీధరధీరభద్రగిరిసీతాకాంత రామప్రభో॥

మ॥ బుధమందారసహస్రకోటిహృదయోద్భాతాంచితాకారస
త్పథసంచారమహాగభీరనవకుంభద్రత్న కోటీరతో
యధిగర్వాభ్రసమీరసత్సకలలోకాధారదుర్వారదై
త్యధరాభృత్పవిధారభద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౬

మ॥ అమితాహ్లాదగృహీతమానితవిశిష్టాచారమర్యాదవి
క్రమసంపాదప్రపీతఖేదవిజితక్రవ్యాదవిద్వజ్జనో
త్తమవాంఛాదమృదూక్తివాదభవబంధచ్ఛేదవిజ్ఞానత
త్త్వమహైశ్వర్యవినోదభద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౭

మ॥ వృజినౌఘప్రటవిజాతవేదవినుతశ్రీవేదదోషాచర
ప్రజచేతోభయకంపసంభవఘనుర్జ్యానాదసామోదస
త్యజనశ్రీదసహస్రమస్తకభుజంగాచ్ఛాదఛత్రాంకుశ
ధ్వజరేఖాంకితపాదభద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౮

మ॥ సతతానందసనందనాదిమునిరాట్సందోహసాంగత్యపూ
జితభాస్వచ్చరణారవిందరదనశ్రీరమ్యజిత్కుందసం
న్నతబృందారకమౌనిబృందవిలసన్నానాజగత్తుందవా
తతనూభూశిఖికందభద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౯

మ॥ ధృతినిస్తంద్రసుధేందుకుందకలశాబ్ధిగ్లాఘరేంద్రేభరా
జితశైలాబ్జపటీరహీరముకురశ్వేతాభ్రశేషాబ్జగ
ర్భతురంగద్యుతికీర్తిసాంద్రధరణీరాట్బృందశ్రీరామచం
ద్రితమోరాతిసులేంద్రభద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౧౦

మ॥ ప్రకటాంచత్కుఠారానుకీర్ణభుజగప్రత్యర్థికంఠార్ణభూ
పసులారాతిజయప్రవీణసకలబ్రహ్మాండనిర్మాణపా
తకసంఘాతలతాకృపాణనిజభక్తత్రాణపారీణయాగో
త్రిసమాకీపతిబాణభద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౧౧

మ॥ ఘనబాణక్షతకైకవేణజగదేకత్రాణపారీణనూ
తనచాంపేయసుమాభఘనాఖిలబృందక్షీణఖద్యోతనం
దనసఖార్యర్థకృతప్రయాణత్రిజగత్కళ్యాణదివ్యోల్లస
ద్ధనురస్త్రీకృయతూణభద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౧౨

మ॥ ఉరగారాతిపతాకమంగళవిలాసోద్రిక్తసుశ్లోకస
త్సరసోదారవివేకసేవితసముంచత్తాపసానీకస
స్థిరసంరక్షితసర్వలోకసుజనశ్రేయాత్మపద్మాకసుం
దరకళ్యాణగుణైకభద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౧౩

మ॥ పరినిర్వ్యాజనిజాత్మకృచ్చరితకార్యశ్రీనిరాతంకభ
ద్రితనూలిప్తదివ్యచందనలసత్కస్తూరికాపంకభూ
పతివంశాబ్ధిమృగాంకభోగికులరాట్పర్యంకసద్భక్తసం
తతిరక్షావిరుదాంకభద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౧౪

మ॥ హరకోదండసరోజనాగక్షితికన్యారత్నసంభోగహృ
త్ఫలితోదంచితసాంఖ్యయోగధృతమంథానాగకృద్యాగసం
చిరపుణ్యాత్మజనానురాగనిహితచ్ఛిద్రోర్ధ్వపుండ్రాతిసుం
దరసత్రావళికభాగభద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౧౫

మ॥ అవనీజాహృదయాబ్జభృంగయుష్మృతాహారవర్జోత్తుంగస
త్పవిభృన్నీలనిబాంగసమ్యగనుకంపాపూరితాపాంగభ
క్తవితానాబ్ధితరంగబంధుజనహృత్కాసారసారంగశా
త్రవనీలాబ్జపతంగభద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౧౬

శా॥ శ్రీకల్యాణకళాసమేతపరమేష్ఠిస్వర్గభూభృద్ఘన
ర్వాకాధీశముఖామరప్రణతమూర్ధాంచత్కిరీటప్రభా
వ్యాకీర్ణాంఘ్రికబంధజాతజనకక్ష్మాధీశజామాతస
త్కాకుత్స్థాన్వయనేత భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౧౭

శా॥ శ్రీసీతావనితాకళత్రవిలసజ్జీమూతభాగాత్రస
త్కౌసల్యాసుదతీసుపుత్రత్రిజగత్కల్యాణచారిత్రధా
త్రీసంరక్షకళావిచిత్రపవనీరేజాసుహృన్నేత్రస
ద్భాసాస్యాంబుజమిత్ర భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౧౮

మ॥ అనఘా నిన్ను నుతింపలేరజగిరీశాంభోజగర్భేంద్రులున్
వినుమజ్ఞానుఁడనైన నే నెటిగి పృథ్వీనాథచూడామణీ
నిను సంస్తుత్యము సేయనేర్తునె మదిన్నేర్చినట్లెన్న దం
దనరం గైకొనుమయ్య నా నుతులు సీతాకాంత రామప్రభో॥ ౧౯

శా॥ చేతస్స్వామును వర్ణిసూరిసుకవిశ్రేణిస్తుతుల్ వద్ధురున్
శ్రీతిర్వెంగళభట్టరార్యతిలకున్ సేవించి నీ భక్తసం
ఘాతంబున్వినుతించి నే శతకముత్కంఠన్ రచింతుం జగ
ద్ధాతా సద్దయతో గ్రహింపుమిది సీతాకాంత రామప్రభో॥ ౨౦

మ॥ బిససంజాతహలాదిరేఖలను శోభిల్లేటి యుష్మత్పదో
చ్ఛసరోజంబులు నేను భక్తి విలసచ్ఛార్దూలమత్తేభవృ
త్తసముంచన్మధురోక్తిపుష్పములచేతంబూజగావింతు సం
తసముప్పొంగ గ్రహింపు భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౨౧

శా॥ భూపాలాగ్రణి మత్కవిత్వము నతప్పుల్ గల్గినం దావకా
ఖ్యోపేతంబులు గాన పావనములై యొప్పంగదా వాని నీ
ళ్లా పుణ్యాపగలోపలం గలసి యోగ్యంబైన రీతిన్ సుమి
త్రాపుత్రార్చితపాద భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౨౨

శా॥ మారాక్యత్వసిపద్మనాకభవలంబౌ మాహాత్మ్యలం జేయునా
శ్రీరామాన్వయమంత్రరాజముధరించేటట్టులెల్లవ్వదన్
శ్రీకంజిల్లగవ్రాయవయ్యతిగ నాజిహ్వాస్థలీయా శాశ్వ
తారావల్లభవక్త్ర భద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౬౩

శా॥ కాండోత్పన్నహితావ్రయాంబునిధిరాకాచంద్ర నావెంటనన్
గండీవాంకుసహాయమై కరుణతోఁ గల్గుమున్నిష్ఠవృత్తి
మ్మునుదున్ సంతతసమున్ సమంచితకరాంభోజంబులం దివ్యకో
దండాస్త్రంబులఁబూనిభద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౬౪

శా॥ అన్నా రాఘవ నాకొసంగు రఘువర్యా రామశ్రీ రామశ్రీ
మన్నారాయణశౌరిచక్రిపరమాత్మా పద్మనాభా మహా
పన్నత్రాణజనార్దనా హరిదయాపాథోధియంచున్ సదా
త్వన్నామావళులంచు భాగ్యములు సీతాకాంతరామప్రభో॥ ౬౫

శా॥ ఓసీతాపతి రామయో రఘువరాయో రాఘవస్వామియో
కౌసల్యావరపుత్రయో భువనరక్షాయంచు కీర్తించు ప్ర
జ్ఞాసంపన్నతయుం భవచ్చరణకంజధ్యానమెల్లప్పుడున్
దాసోల్లాసయొసంగు నాకుఁగృపసీతాకాంతరామప్రభో॥ ౬౬

మ॥ హరిగోవిందముకుందకృష్ణనరసింహా కేశవా శార్ఙ్గిరా
మరథాంగాయుధమాధవా మధురిపో మాంగళ్యమూర్తీ పరా
త్పర దామోదర వాసుదేవ ఫణితల్పా యంచు నిన్ దల్చు స
ద్గరిమంబుల్ దయసేయు నాకెపుడు సీతాకాంతరామప్రభో॥ ౬౭

శా॥ దండంబబ్జభవాండభాండజఠరా దండంబు సర్వేశ్వరా
దండం బార్యమనోహరా యనుచు హస్తద్వంద్వమున్ మోడ్చి నీ
దండం జొచ్చితి నీవె దిక్కనుచు వేధాళుల్ దొలంగించి వే
దండాధీశ్వరరక్ష కావుము సీతాకాంతరామప్రభో॥ ౬౮

మ॥ ఖా కఠంత్రి త్రిపరావణప్రముఖశేఖరేశ్వపి రాజిన్ స్థనే
కటణంనాకలుపారిపంకగనితాన్ సుశ్రీపద్ధ్న జాతార్జున
స్వారదేంద్రిన్నిపానసిప్రముఖలు న్నితుఁచుచుచుంబొన్
ధటణశ్రోత్రమునన్ను జూపెగదె సీతాకాంత రామప్రభో॥ ౨౯

శా॥ క్షీరాంభోనిధశాయిగా విపులదాక్షిణ్యాత్ముగా సర్వలో
కారాధ్యుండును గా పరాత్పరుని గా నాదిత్యమాండామణిం
గా రంగద్బహుభూషభూషితతనుంగా భక్తసంరక్షణో
ద్యోగుంగా నిను నాదుమానసములో భావించి సేవించెదన్
దారుణ్యాంచితరూపభద్రగిరి సీతాకాంత రామప్రభో॥ 30

మ॥ క్షమనన్నుం గనియేరివాడవు రమేలుంగన్ జెప్పవో యంచు నే
గ్రమరంగా నెవరైన నన్నడుగ నేనందున్ దగన్ వారితో
డమహీజాపతి గారివాడనని వేడ్కన్ నీ నీమాటతి
ధ్యమ నేపల్కుడి యేరితో నయిన సీతాకాంత రామప్రభో॥ 31

శా॥ మా కాంతుండు కరేణుకారమణునిన్ మన్నించు నెంచెంబునన్
శ్రీకృష్ణుండును చేలునింగరుణతో జేపట్టి రక్షించి
ట్లోకంజాప్తకులావతంసనను నీవుత్కంఠతం గా పవే
తాకంజేయక కల్మషాళి నను సీతాకాంత రామప్రభో॥ 32

శా॥ రారా రాఘవ రార రామ రఘువీరా రార రాజేశ్వరా
రారా యంచును సారెసారెకు నినున్ రంజిల్లు మన్నించి తే
తోరంబైన కృపామతిం బలికి నాతోఁ జూపవే రామహో
దారా తావకరూపు నాకెపుడు సీతాకాంత రామప్రభో॥ 33

శా॥ నీవే తల్లివి దండ్రివన్న వుతగన్నీవే గురుస్వామివి
నీవే దైవము నాతవున్ బ్రభుఁడవున్ నీవే ప్రియాప్తుండవున్
నీవే మాకిక దిక్కు నేఁడు గడయున్నీ వంచు భావంబులో
ధావళ్యాంబుజనేత్ర నేదలతు సీతాకాంత రామప్రభో॥ 34

మ॥ తమ రే దైవము మాకు రూపము గ విరాదాదులున్ సఖ్యసంఘ బృం
దము నీ భక్తులు నీదు నామసుమందారంబు మత్ప్రాణికిం
తము మున్నామ్మ పెదుమందు నిన్నెపుడే కన్ ధ్యానించు నా యోగస
త్తము లే వెద్దలు మాకు భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౩౫

శా॥ నీ నామంబు దలంచు నాలుక యదే నిన్నున్ సత్కథాళుల్ వినే
వీనుల్ నీకును మ్రొక్కు మస్తకము నిన్వీక్షించు నేత్రంబులున్
నీ నిత్యార్చిత కృత్యకారంబులు సదా నీ దాస్యమున్ నీ పద
ధ్యానంబుం దయసేయు నాకెపుడు సీతాకాంత రామప్రభో॥ ౩౬

శా॥ మేలే వేళను మాకు నిమ్ము మము కూర్మిన్ బ్రోవ గారమ్ము దో
పాలింబోవగ జిమ్ము నా హృదయగేహంబందు నీవుండు మే
కాలంబొప్పగ కాపురమ్ము కడు నేడెక్కన్న నాపత్రిత్యయమున్
త్రైలోక్యాధిపగమ్ము భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౩౭

శా॥ మ్రొక్కెన్ నెవ్వరు స్వామి నీకనుగ్రహపన్ మ్రొక్కెన్ వృగ్రాహోనిభం
బెక్కెన్నింపుగ నీపరిపాద మ్రొగి మొక్కెన్నికడ దోషాళిపో
నెక్కెన్నుప్పగ నీకడన్న లునమన్ ద్రొక్కెన్నికన్ నీకు నే
దక్కెన్నంచిత భక్తి జొక్కుచును సీతాకాంత రామప్రభో॥ ౩౮

శా॥ పట్టీ వేరఘు రామ! నీ వెపుడు నాపట్టైన నే నే జగ
జ్జెట్టి న్నాకిక సాటిలే నెవని సీయోద్ధపాదంబులం
బట్టన్ దండికి బొమ్మగట్టి పులన్ మట్టింతు పాపంబు బో
దట్టుంగల్గుదు గాలు బట్ట ధ సీతాకాంత రామప్రభో॥ ౩౯

శా॥ సిగ్గేమాత్రము లేక నిన్నెపుడు సుశ్రీమంత వేడెద నా
పగ్గే తాపకర వ్యసమ్యగను కంపాదృష్టి నగ్గాంచి తే
నెగ్గే సంబుజ భూధవాదిదిపి జానీకంబు వీక న్నను
తగ్గేయంచు వచింతు శీఘ్రగతి సీతాకాంత రామప్రభో॥ ౪౦

శా। మెచ్చే నాహృష్కాంసుగారియానుమంచిల్చే నినుస్వేచ్ఛతోఁ
గొల్చే నామనహర్శ్రీపాతకముల్ నల్చేంబ్రిమోదాంబుధిం
దేల్చే నాదుపటుంచమున్నతిశక్తిన్నాదుడెందంబులోఁ
దల్చేవైఖలదల్చే శ్రీద్రిగిరిసీతాకాంతరామప్రభో॥ ౪౧

శా। పాపఘ్నుండుపయుండుపావనుడు నాపద్బాంధవుండార్తగ
హ్రాపారీణుడనాదిమూర్తియను నాఖ్యల్ మీకునుంగల్గియున్
నేపల్కైనను కాపుఁడుంచుమనినా ధ్యానింపఁగ దాక్షిణ్యతం
బ్రోవ్నై కావక యూరకుండుటిదిధర్మంబా మహాత్మా సుహృ
త్త్రాతా నేకపసింహాద్రిగిరిసీతాకాంతరామప్రభో॥ ౪౨

మ॥ పరమశ్రేయగుణాకరా శరణుసద్భక్తప్రియస్వాంతపు
ష్కరసంజాతదివాకరా శరణుభాస్వన్మత్తదిగ్దామజే
త్స్వాగ్రోద్గమహాకరా శరణుకౌసల్యోదరాంభోధిసం
వరసంపూర్ణసుధాకరా శరణుసీతాకాంతరామప్రభో। ౪౩

మ॥ శరణన్నంతనె నావిభీషణునివాత్సల్యంబుతోఁ జూచి సు
స్థిరలంకాధిపతిత్వమిచ్చి వరఘుశ్రేష్ఠా దయావాహినీ
వరనిన్నున్ శరణంటి నేసకలదేవశ్లోకతాత్పర్యమి
త్తరచిత్తంబున వీడఁబోకుసుమి సీతాకాంతరామప్రభో॥ ౪౪

మ॥ ఇనవంశోత్తమ కేలుమోడ్చి నినువేడే నామొరాలించునీ
యనిశోచ్ఛ్రిత సదయాసుధామధుర సారాంభోధిభంగాళిలోఁ
పనిమీఱంగ నొకించుతబిందువును నాపైనించ గానే జనా
ర్దనదానందముకేమితక్కువగు సీతాకాంతరామప్రభో॥ ౪౫

మ॥ మనవింజేసెద చిత్తగింపు రఘురామా చేతనైనంతలోఁ
నినుభావించెడిదీక్షబూనితిమది న్నే నీవుదాక్షిణ్యతన్
ననురక్షించెడిదీక్షగైకొనవలెన్నాతండ్రి గానీయుచే
తను గాఢట్టి దిఁజేమలోకమున సీతాకాంతరామప్రభో॥ ౪౬

మ॥ అన్యాదిత్యుల సేవసంటెనిక మీకన్యుండఁ గానంటినా
ధన్యుంబుఁ బిష జేయుమంటెమరి నా దైవంబవీవంటినో శ్రో
కస్యైశాగణంటెనీదు బిరుదాంకంబేమ చేవంటిన్నే
ధన్యుంజేయుమటంటి భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౪౭

మ॥ మిము సేవింపక క్షుద్రదేవతలఁ జేర్మిన్ భూమిలో దుష్టబృం
దము సేవింతురదెట్లటన్న నుమహాతాద్యున్నిరీక్షించిడెం
దములో పెుంక్రికృకతక్కృ వాయసములన్ దర్శించి సేవించు చం
దమయాసద్గుణభూషభద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౪౮

శా॥ పాపంబాపఁ బురారునిశ్చయముగా భావేచ్ఛలీడేరును
శ్రీగంజిల్లుమజేయుచారుగుణముల్ చిత్తంబుతోఁ జేరువి
స్తారశ్రేయము జెందిమీరుదురవస్థల్ దీరుఁ గైవల్యకాం
తాగత్నంబు వరించు గోరుఁ హహా త్వన్నామమే ప్రొద్దు మే
ధారాశింభజియించువారలకు సీతాకాంత రామప్రభో॥ ౪౯

మ॥ వేమాఱచ్యుతరామశ్రీనరహరే కృష్ణా హరే యంచునీ
నామంబుల్ భజియించువారియఘముల్ నాశంబుగాకుండు నే
యామాత్రాండుడుతోఁచినందము మహాన్యంబైన చందాన సు
త్రామప్రస్తుతనామ భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౫౦

మ॥ కలలోనైననునిన్ను నెంచనిమహాగర్వాంధుఁడేయెద్దుశ్రీ
గలిగిన్ ధర్మము సేయనింగుడువనింగానివ్వఁడేమొద్దుస
త్యాలసద్ధానపరోపకారహితుఁడైత్వద్భక్తుఁడౌవాఁడు పె
ద్దల కెల్లన్ గడుముద్దు భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౫౧

మ॥ జలజాక్షుం భజియించువారలకు మోక్షప్రాప్తియుఁ గద్దు కా
వలెనాకుందయ సేయుమీచరణసేవశ్రీల నేప్రొద్దు వే
గలభించంగదె నాదుపద్దు భవదంఘ్రిధ్యానమున్ లేనిపం
దలతోఁ బాత్రుఁడవద్దు భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౫౨

మ॥ నిను నేనుఁ శరణందు నీబిరుదు రాణించంగ రమ్మందువ
చ్చిన రేందోత్రిత్త మసత్కృపామతి ననుఁ జేపట్ట వేయందు నెం
దును నీతో డియు సాటిమేటగు నమర్త్యుల్ వేరు లేరందు నీ
తనువుఁ జూపమటందు భద్రగిరిసీతాకాంత రామప్రభో॥ ౫౩

మ॥ హరినీ నామసహస్రముఁ మనములోనం శాంతముఁ సంస్మరిం
చిర హింబార్వతి సర్వమంగళ యనం జెన్నొందె రాజేంద్రభూ
మిరథుం డుంబలియించి తారకము తాం మృత్యుంజయుం డయ్యె భూ
వరయా వాభవదంచితాఖ్యల ప్రభావంబుల్ నుతుల్ సేయఁగాఁ
దరమే యెవ్వరికైన నింతయని సీతాకాంత రామప్రభో॥ ౫౪

మ॥ అలవాల్మీకులు సంస్మరించి తగ బ్రహ్మర్షిప్రభుండయ్యెముఁ
జిలుకం బెంచిల తాంగి రామయనుచుం జిత్తంబులో మక్కువఁ
దలచంగా నెలభించె మోక్షమహిమాత్వన్నామసామర్థ్యముం
దలపోయంగ నశక్యమేరికిని సీతాకాంత రామప్రభో॥ ౫౫

మ॥ వరపంచాయుధ శేషతల్ప ఖగరాడ్వాహాది దేవప్రభా
వరమావక్షు చతుర్భుజంబులును శ్రీవైకుంఠముఁ మానియా
హరివంశంబునఁ గీర్తిఁ జెందగను మాయామానుషాకారసుం
దర తంవర్తిలు నిన్నుఁ గొల్చెదను సీతాకాంత రామప్రభో॥ ౫౬

మ॥ పరుగా సర్వజగద్గురుప్రవరుగా బ్రహ్మేశ్వరేంద్రాదిఖే
చరదగ్రేసరుగా ప్రపన్నజనహృత్సంచారుగా మంగళా
కరుగా భక్తచకోరక సీతకరుగా సృష్టిభారుగా శ్రీపరా
త్పరుగా భావన సేతు నిన్మదిని సీతాకాంత రామప్రభో॥ ౫౭

మ॥ అతిబాహాబలుగా మహామహిముగా హంసామృతాంశాత్ముగా
శ్రితసంరక్షకుగా విశేషగుణుగా శ్రీమంతుగా దాంతుగాఁ
బతితోద్ధావనుగా మహాదిమపర బ్రహ్మాఖ్యుగా సత్యస
ద్వ్రతుగా భావన సేతు నిన్మదిని సీతాకాంత రామప్రభో॥ ౫౮

మ॥ ఘనుగాదాసజనాత్మకేకిఘనుగాఖద్యోతవంశప్రవ
ర్ధనుగాఖండితపార్వతీశధనుగారంగత్పయోరాశిబం
ధనుగానార్జితదివ్యకీర్తిధనుగాధర్మానుసంధానసా
ధనుగాభావనసేతునిన్మదినిసీతాకాంతరామప్రభో॥ ౫౯

మ॥ పరగన్ సోమకుఁడుల్చికొంచుఁజనుచో మొప్పన్ దల్చి హేమాక్షునిం
ధరఁ బైఁగూల్చి నృసింహభావతసభాస్తంభంబున న్మొల్చి సు
స్థిరకీర్తిన్ వటుఁడై పుడాల్చి నృపరాజింగల్చి యప్పంక్తికం
ధరునిం గాల్చిననిన్ను గొల్చెదను సీతాకాంతరామప్రభో॥ ౬౦

దశావతారవర్ణనము.

శా॥ లాక్షణ్యంబిత మత్స్యమూర్తివయి వేలన్ వార్ధిలోఁజొచ్చి ఘ
ర్యాక్షుస్తోన్న తపోమహాక్రమములో నామ్నాయచోరాసురా
ధ్యక్షుం ఖండితుఁజేసి తెచ్చి మఱి వేదంబుల్ తగన్ బ్రహ్మకున్
దాక్షిణ్యంబున నిచ్చితీవుగద సీతాకాంతరామప్రభో॥ ౬౧

మ॥ గిరి కవ్వంబుగ నాకతాడ్రి ఫణిగా క్షీరాబ్ధి సంభంబుగా
సురసంఘంబులు యామినీచరవరస్తోమంబులున్ గూడి దో
ర్వరశక్తిన్ మథియించగా జలధి కూర్మస్వామి వైయల్లమం
దరధాత్రీధర మెత్తితీ వెసుమి సీతాకాంతరామప్రభో॥ ౬౨

శా॥ గోత్రిబంతయు జుట్టజుట్టుకొని క్రైకొంచున్ హిరణ్యాక్షుఁడున్
జిత్రిపాద్ధిఁబయోధిఁజొచ్చిన మహాజిన్వాని భంజించి స
త్పోత్రిస్ఫూర్తిని వామశృంగమునదాఁ బూర్వంపుచందంబునన్
ధాత్రీచక్రము దాల్చితీ వెసుమి సీతాకాంతరామప్రభో॥ ౬౩

మ॥ ప్రళయోద్దండనృసింహరూపమున స్తంభంబందు జన్మించి దో
ర్బలసంరంభవిజృంభణంబునననిన్ బ్రత్యర్థి మర్దించిని
శ్చలకారుణ్యకటాక్షవీక్షణమునం జంభారిహితామిత్రపు
త్రిలలాముం గని ప్రోచితీ వెసుమి సీతాకాంతరామప్రభో॥ ౬౪

శా॥ హేలన్ స్ఫూర్తి వటుండవై యడుగదోయిం భూమియాకాశముం
లాలిత్యంబుగ నాక్రమించి యొక కాలన్ లీల నాక్రన్యభూ
క్పాలుండౌ బలిఁ దొక్కి క్రిందికి శచీభామామనోభర్తనుం
త్రైలోక్యాధిపుఁ జేసితీ వెసుమి సీతాకాంత రామప్రభో॥ ౧౫

మ॥ స్థిరకీర్తిన్ భృగురామమూర్తివయి ధాత్రీమండలాధీశ్వరో
త్కరముం ద్రుంచి ధరాక్షిసంఖ్యానిలో తద్రిక్తపూర్ణంబులం
గరమున్ సద్గుణితర్పణంబుల నొగిం గావించి భూచక్రముం
ధరణీలేఖులకిచ్చితీ వెసుమి సీతాకాంత రామప్రభో॥ ౧౬

శా॥ మారీచుం దగ సంహరించి హరుధన్వంబుం వెసం ద్రుంచి సీ
తారామన్ వరియించి కాననములో తాతాజ్ఞ కర్తించిలం
కారాజ్యప్రముఖామరారులననిన్ ఖండించి సద్భక్తమం
దారస్ఫూర్తి జరించితీ వెసుమి సీతాకాంత రామప్రభో॥ ౧౭

శా॥ యదువంశాబ్ధిసుధాకరుండగు ఘనశ్యాముండవై తమ్ముఁడౌ గా
ముదమొప్పన్ జనియించి శాత్రవుల నిర్మూలంబుగావించి నో
విదులెల్లన్ గొనియాడగా బలుఁడవై విశ్వంబు రక్షించి సాం
ద్రదయం బ్రోచినసామివీ వెసుమి సీతాకాంత రామప్రభో॥ ౧౮

శా॥ సాహసాద్బుద్ధశరీరతం ద్రిపురగస్త్రీల వంచించి ఫా
లాక్షుస్వామికనేకభంగుల సహాయంబై పురంబుల్ మహా
జిష్ణోగ్రస్థలిఁ గూలఁజేసి జయమున్ జేకూర్చియా మేటికిన్
దక్షత్వంబు నమించితీ వెసుమి సీతాకాంత రామప్రభో॥ ౧౯

మ॥ హయరత్నంబును నెక్కి కత్తిఁ గుడిహస్తాబ్జంబునం బూని ని
ర్భయతం దుర్జనకోటి ద్రుంచి జయమొప్పన్ కల్కిరూపంబుతో
నయమారన్నడిపించి ధర్మము ధగంనాల్గంఘ్రులం సాధులం
దయతో బ్రోచిన సామివీ వెసుమి సీతాకాంత రామప్రభో॥ ౨౦

## పాదప్రభావవర్ణనము.

మ॥ కమఠాబ్జాంకుశలాంగలధ్వజరథాంగచ్ఛత్రపాఠీనక
గ్దమభూచామరవేదికాకలశసుత్రామాయుధశ్రీసక
ల్పమహీజప్రముఖాదిరేఖలను లీలం బొల్చు నీపాదప
ద్మములం జూపగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౧

మ॥ అమరాంబల్లవకుంకుమోదయదినాధ్యక్షోరుసింధూరవి
భ్రమశోణాంబుజపద్మరాగనవబంధూకప్రసూనాదిర
క్తిమపుఞ్జశోభల నెప్పుడొప్పఁగఁ గడుం దీపించు నీపాదప
ద్మములం జూపగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౨

మ॥ శ్రమవిచ్ఛేదము లై సలక్షణము లై సద్భక్తసేవ్యంబు లై
విమతవ్రాతతమఃప్రచండఘృణు లై సద్విప్రయారాధ్యస
త్త్వమసంయుక్తము లై శుభప్రదము లై శోభిల్లు నీపాదప
ద్మములం జూపగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౩

మ॥ కమనీయక్షితిజామనోహరము లై కైవల్యకాంతాలలా
మమనోమోహము లై యఘప్రకరసంహారంబు లై దానక
ల్పమహీజాతము లై మహామృదువు లై భాసిల్లు నీపాదప
ద్మములం జూపగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౪

మ॥ రమణీయార్చినఖద్విపంచకముచే రంగత్తులాకోటిర
త్నమరీచిప్రకరంబుచే వితతసౌందర్యంబుచే విస్ఫుర
త్సమహామ్నాయనిరూఢగౌరవముచే శోభిల్లు నీపాదప
ద్మములం జూపగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౫

మ॥ అమరజ్యేష్ఠునిచే శశాంకధరుచే హర్యాదిదేవాళిచే
సుమునివ్రాతముచే సుధీజనవరస్తోమంబుచే నెప్పుడున్
రమణీయంబగుపూజలం గొనికడున్ రాణించు నీపాదప
ద్మములం జూపగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౬

మ॥ రమయున్నారదుఁడున్ సమస్తపరివారంబున్ గడుం వెంటసం
భ్రమతన్ రాఁదగ్రిపిండాండకోట్లుధరసీమంఘూర్ణిలంగూర్మిభా
వమునన్ హాత్రినిభోగ్రవనచ్ఛటికిశ్రీవైకుంఠముందర్లశీ
ఘ్రమనూవేగముతోఁడుతన్న డచిచక్కన్ వచ్చునీపాదప
ద్మములంజూపఁగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౭

మ॥ అమృతాబ్ధిన్ వటపత్రశాయివయిబ్రహ్మాండపెంబులెల్లన్ గిచం
దములోనుంచుకబాలలీలనొకటిట్లాచాపచోద్యంబుగా
కొమరారంధరియించిపాణులనుకంగుష్ఠంబు వ్రేల్లొట్లలో
నమృతంబున్ గుడువంగనుంచుకొనునవ్యత్రాకకీయాంఘ్రిప
ద్మములంజూపఁగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౮

మ॥ అమరన్ శూలికిమస్తకాభరణమై మాసాగరశ్రేణికిన్
సముదంచత్పరలోకదాయియయిభీష్మజ్ఞానికిందేరయు
తుమపెంపొందువియన్నదింగనినయుష్మద్దివ్యపాదారవిం
దములంజూపఁగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౨౯

మ॥ సమతన్ మూఁటిగవామనాకృతిసముంచద్యుక్తితో లేశమా
త్రములోకంబులుకందకుండక్షితితారామార్గదైతేయము
స్తములందుంగడుత్రిప్ప గానిడినయుష్మద్దివ్యపాదారవిం
దములంజూపఁగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౩౦

మ॥ కమలోద్భూతభుజంగభూషణశచీకాంతామనోవల్లభ
ప్రముఖామర్త్యవరప్రణామకృతసంభన్మస్తకోటీరభా
సమితవ్యాపకతంకడుందనరుయుష్మద్దివ్యపాదారవిం
దములంజూపఁగదయ్య మ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౩౧

మ॥ సుమహాత్మాత్మకముంధరించిభుజవిస్ఫూర్తిన్ విజృంభించికృ
త్రిమదైత్యాళివధించియాగపరిపూర్తింగాంచిముందేగఁగా
తమపత్నింబతిశాపమూలకశిలాత్వప్రాప్తనీక్షింపనా

యమకున్నాపవిమోచనంబొసగియాఖ్యంగన్న నీపాదప
ద్మములంజూపగదయ్యమ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౮౨

మ॥ కోమరారంగవివాహసీతముపయింగూర్చుండివిస్తారుండై భ
వ్యముగాకాళ్లుకడుంగుపళ్లెరములో వైదేహివామాక్షి హే
మమయాంచత్కలశంబుతో జలమునింపంతద్విదేంహేశుహ
స్తములన్ శౌశనమాచరించఁబడుయుష్మద్దివ్యపాదారవిం
దములంజూపఁగదయ్యమ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౮౩

మ॥ తమితోడంభరతుండుమంత్రిగసుమిత్రాసూతియుంబంటుగా
రమణీయంబుగసర్వధర్మములతో రాణించఁగాభూమిచ
క్రము నేలేవరపాదుకల్ దొడిగిసౌఖ్యంబొప్పసాకేతహ
ర్మ్యములంరాజపథంబులందిరుగుయుష్మద్దివ్యపాదారవిం
దములన్ జూపఁగదయ్యమ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౮౪

మ॥ సుమతల్పంబున నీవునుండనెడఁ గోఛిల్లురూపంబుతో
క్షమజేతెంచివసించిశక్రకరభూపుత్రిజేసెనొప్పుహ
స్తములన్ మెల్లననొత్తఁగాబడినయుష్మద్దివ్యపాదారవిం
దములన్ జూపగదయ్యమ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౮౫

మ॥ విమలప్రాభవతంబలానుఁజూడవై వేల్పుల్ మరిన్ పుష్పవ
ర్షమువర్షింపగకాళియోరగఫణాజాలంబువైభూరిహ
ర్షముతోడంగడునాట్యమున్ సలుపుయుష్మద్దివ్యపాదారవిం
దములన్ జూపఁగదయ్యమ్రొక్కెదను సీతాకాంతరామప్రభో॥ ౮౬

హస్తప్రభాకళాసంఖ్యం.

మ॥ సుమహోదిగ్గజరాజదోర్నిభములై సుంభద్ధనుర్బాణధా
ర్యములై సుందరకంకణోర్మికములంరాణించుయుష్మత్కరా
బ్జములందున్నొకచేతనాకభయహస్తంబీయనేనన్ దయా
ర్ద్రమనస్కానినిఁగాంచినవిపుడు సీతాకాంతరామప్రభో॥ ౮౭

మ॥ ప్రముధాధీశునివిల్లునన్ విరుచుచే, రాజారిసత్వంబుధ
ర్మము వెంటంగొనుచే, విదేహాన్వయశ్రేష్ఠాకన్యకాదానమం
దయుగానందినచేత నాకభయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్ఫూర్తిని గాంచినీవిపుడు సీతాకాంతరామప్రభో॥ ౭౦

మ॥ శ్రమయుంబాయగదొంటికంటె బలసుజ్ఞానప్రభాశీలశ్లా
ఘ్యమతిశ్రీలుఘటించగానిమిరిభవ్యంబొప్పదఁ దాఁపశ్లో
త్తము రక్షించినచేత నాకభయహస్తంబీయ వేఁ నన్ దయా
ర్ద్రమనస్ఫూర్తినిఁ గాంచినీ వెపుడు సీతాకాంతరామప్రభో॥ ౭౧

మ॥ అసురంగా బలిదానవుంబొగడి యాయాదిత్యవిద్వేషిచే
క్షమయుందానముఁబట్టుచేనరియుఁజక్రంగాల్చుచేనక్తబ్బం
దము రక్షించినచేత నాకభయహస్తంబీయ వేఁ నన్ దయా
ర్ద్రమనస్ఫూర్తిని గాంచినీవిపుడు సీతాకాంతరామప్రభో॥ ౧

మ॥ మిముసుగ్రీవుకునమ్మకున్న గడున మేన్మట్టిల్లు మేపార్శ్వదై
వము మీకప్పుడు సాక్షి గానినజూతో వాత్సల్యతన్ బాసభ
ద్రముత్రింజేసినచేత నాకభయహస్తంబీయ వేఁ నన్ దయా
ర్ద్రమనస్ఫూర్తిని గాంచినీవిపుడు సీతాకాంతరామప్రభో॥ ౧

మ॥ క్షమజన్ వేగమెచూచిరమ్మనుచు నాసామీరితోఁ బాలము
ఖ్యము లౌమాటలుకొన్ని చెప్పికరశాఖాభూషణంకీసుహ
స్తములోనుంచినచేత నాకభయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్ఫూర్తిని గాంచినీవిపుడు సీతాకాంతరామప్రభో॥ ౧

మ॥ ప్రమదస్వాంతముతోడ దుతన్ మకరికాపత్రంబులాక్షణ్యయు
క్తముగా రాఘవదేవతావకవధూగండస్థలంబందునం
దముగా వ్రాసినచేత నాకభయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్ఫూర్తిని గాంచినీవిపుడు సీతాకాంతరామప్రభో।

మ॥ ద్యుమణిప్రోజ్జ్వలనీవు వింతగను గృధ్రోలూకసంవాదవా
క్యము లెల్లన్ విని సద్గుణుం గరుణతో క్ష్మామండలాధీశ్వరో
త్తముని జేసిన చేత నాక భయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్స్ఫూర్తి నిగాంచినీ వెపుడు సీతాకాంత రామప్రభో॥ ౯౪

మ॥ పరిమదుండై హరి రాళ్లవాన గురియింపన్ వ్రజశ్రీ కృష్ణరూ
పము తో గోవుల గోపబృందముల బ్రోవన్ శైలరాజంబు ఛ
త్రము గా పట్టిన చేత నాక భయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్స్ఫూర్తి నిగాంచినీ వెపుడు సీతాకాంత రామప్రభో॥ ౯౫

మ॥ సుమహైశ్వర్యములీకుచేలునకునస్తోకంబుగా నిత్తునం
చుమదిన్నివ్వదలంచి చేరెడడుకుల్ చొక్కంబుగా కొన్న హ
స్తము చే దైవలలామ నాక భయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్స్ఫూర్తి నిగాంచినీ విపుడు సీతాకాంత రామప్రభో॥ ౯౬

మ॥ శమశాలీ తొలుసారె కొన్న డుకులం సంపన్నుఁ డయ్యెన్ ద్విజో
త్తముఁ డింకం గొనవద్దటంచు రమ భద్రశ్రీకరాబ్జంబులం
దమిఁ బట్టంబడు చేత నాక భయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్స్ఫూర్తి నిగాంచినీ విపుడు సీతాకాంత రామప్రభో॥ ౯౭

మ॥ కరమసాముద్రికశాస్త్రలక్షణలసత్కల్యాణరేఖాకదం
బము చేతం సకలాండకోటులను నిర్మాణంబు చేసేకరా
బ్జము చే శ్రీలిడు చేత నాక భయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్స్ఫూర్తి నిగాంచినీ విపుడు సీతాకాంత రామప్రభో॥ ౯౮

మ॥ అమితాశ్చర్యపుచర్యలందవిలిమీరాపద్మగర్భాండసం
ఘములం బంతులభంగి నింపి కొనయంగా వేరియుచున్ గరిమ్మం
గరిమ తంబట్టిక నెప్పట్టులను సంరక్షించు కేల్లమిన్నగ
త్నములందుం దొన్కక చేత నాక భయహస్తంబీయ వేనన్ దయా
ర్ద్రమనస్స్ఫూర్తి నిగాంచినీ విపుడు సీతాకాంత రామప్రభో॥ ౯౯

మ॥ అమరద్వేషులచేతఁ బాధలకు ఖిన్నస్వాంతులై మానవ
ర్గములెల్లన్ దముఁ గావవే యనినినుం బ్రార్థించినన్ వారిక
శ్రమముం గానభయప్రదానము దయాస్వాంతుండవై యిచ్చుహ
స్తముచేతం రఘునాథ నాకభయహస్తంబీయవే నన్ దయా
ర్ద్రమనస్ఫూర్తిని గాంచి నీవిపుడు సీతాకాంత రామప్రభో॥ ౧౦౦

మ॥ అమితశ్రీకరుణాకటాక్షమున ప్రహ్లాదార్భకున్ గాచి దే
హము మొగించుచు మెచ్చుకొంచ భయముం హర్షంబునం జేయుహ
స్తముచే రూఢముగాను నాకభయహస్తంబీయవే నన్ దయా
ర్ద్రమనస్ఫూర్తిని గాంచి నీవిపుడు సీతాకాంత రామప్రభో॥ ౧౦౧

మ॥ కమనీయధ్రువపట్టంబుం ధ్రువముం గా నేలుమంచుం ధ్రువుం
దిమివీక్షించి పరాత్పరా యభయదానంబిచ్చుహస్తారవిం
దముచేతధ్యము గాను నాకభయహస్తంబీయవే నన్ దయా
ర్ద్రమనస్ఫూర్తిని గాంచి నీవిపుడు సీతాకాంత రామప్రభో॥ ౧౦౨

## స్తోత్రప్రభావత్రయము.

శా॥ శ్రీవైకుంఠమునందు శ్రీయుతముగా క్షేమాత్ములై యుండి మీ
రా వేదండకులాధినాయకునికయ్యాలించు కర్ణంబులన్
నావిజ్ఞాపనమాలకించి నను ధన్యస్వాంతునిం జేయవే
దైవగ్రామణి వేగ భద్రగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౦౩

శు॥ కని వైదేహి నివచ్చి నాననుచుఁ జక్కన్ వేడ్క మేల్వార్తపా
వని జెప్పంగడు విన్న వీనులను దేవా నేడు నావంటియా
ర్తునివిజ్ఞాపనవాక్యములు వినికృతార్థుం జేసి రక్షించవే
తనరం నన్ను మహాత్మ భద్రగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౦౪

మ॥ లసితశ్రీశుభవర్ణసన్నిభములై లావణ్యమాణిక్యసుం
డలసంయుక్తములైక డుందనరి దీనప్రోక్తులాలించువీ

నులనావిన్నపమాలకించి నను ధన్యుం జేసి రక్షించవే
దళదంభోరుహ నేత్ర భద్రగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౦౪

కరకంజంబుల కామ్రకేఘుల మరన్ స్త్రీకన్యయుం దమ్ములున్
పరివారంబును గొల్వ భవ్యకరరూపంబొప్ప గా భూరిస
త్కారుణ్యాస్వాంతముతో సుదృష్టి నినుఁ గన్గొంచు ప్రత్యక్షముం
త్వరగా నాకయి నన్ను బ్రోవగదె సీతాకాంత రామప్రభో॥ ౧౦౫

మ॥ హరియంశన్ హరివంశమందుదయమై హర్షాత్మయై నట్టుగ
హ్వారిసంజాతవివాహమై హరిహరుల్ హంసాశ్వుఁడెన్నన్ మహా
హరిసేనల్ గొలువంగ రావణుని సంహారంబు గావించి యి
ద్ధర పాలించిన నిన్ భజించెదను సీతాకాంత రామప్రభో॥ ౧౦౬

శా॥ శ్రీరామున్ భరతాగ్రజున్ రఘువరుం సీతేశ్వరున్ సుందరున్
కారుణ్యాకరు ధార్మికుం గుణనిధిన్ గాకుత్స్థవిప్రప్రియున్
శ్రీరాజేంద్రుని సత్యసంధు బరునిం శ్రీ శాంతమూర్తిం దశా
స్యారిన్ రాఘవు రాట్కులోత్తిలకు లోకాధారు ధీరుం మహో
దారుం గోరి భజించి మ్రొక్కెదను సీతాకాంత రామప్రభో॥ ౧౦౭

మ॥ ఘనభూపుత్రికడన్, సుమిత్రజుఁడు కాంతుం దాపలన్ గొల్వఁ జ
క్కనివజ్రాంగియు మైపయిం దొడిగి వేడ్కన్ మేల్ భుజాగ్రంబులన్
దనరం దూణములుంచి శౌర్యమతితో దండాస్త్రముల్ పాణులం
గొని వీరాంకవిలాసతం దగు భవత్కోదండ రామప్రవ
ర్తనమే గీర్తనసేతు భద్రగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౦౮

మ॥ జనకేంద్రాత్మజ వామదిక్కున నడన్ సౌమిత్రి సామీరియుం
ద్రునియాశన్ యుగళాళిన్ భద్రత శత్రుఘ్నుల్ సుషేణాంజనం
దనసుగ్రీవవిభీషణాంగదులు సద్భక్తిన్ మరుత్కోణులం
ప్రణతుల్ సేయుచు గొల్వగా దగు భవత్పట్టాభిరామప్రవ
ర్తనమే గీర్తనసేతు భద్రగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౦౯

మ॥ వినతుండై హనుమంతుఁ డంఘ్రులకడన్ వేడ్కన్ గనుఁడిన్ లక్ష్మణుం
డును వామాంకమునందు జానకి లసద్భ్రాత్రిన్ భవ్యద
క్షిణహస్తంబిడి సీతవామకుచమున్ క్షేమాత్మతో హామహా
స్తనఖస్పర్శయు సేయు మొందగు భవత్సామ్రాజ్య రామప్రవ
ర్తనమేగర్తన సేతుభద్రిగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౧౦

మ॥ దురహంకారుని దుష్టునిం గుమతినిన్ దుర్మార్గునిన్ ద్రోహినిం
బరకాంతేచ్ఛుని తుచ్ఛునిం బలితునిన్ పాపిష్ఠినిన్ నేను నే
సరణిం బాతకవార్ధిలోం గడుతు నా సామీ యెఱింగింపుమి
త్తతికారుణ్యముతోడ నన్నుఁ గని సీతాకాంత రామప్రభో॥ ౧౧౧

మ॥ యెఱుకన్ గొన్ని యుఁగొన్ని యెఱుంగక ధరిత్రీశాగ్రణీపాతకో
త్కరముల్ భాగవతాపచారములు నే గావించితి న్నేరముల్
కరుణాత్మ క్షమియించి కావునను లంకాపట్టణాధీశసో
దరునిం బ్రోచినభంగి భద్రిగిరి సీతాకాంత రామప్రభో। ౧౧౨

మ॥ భువిలో నెక్కడ నేను జేయనియఘుంబు ల్లేవు లేఖావళిశ్రా
ళివియా నీవును బాపవేని యఘముల్ లేవెక్కడం గావునం
భవదంఘ్రుల్ శరణంబు జొచ్చితి నిమత్పాపంబులం బాపవే
దవులం జేసి మహాత్మ యీపయిని సీతాకాంత రామప్రభో॥ ౧౧౩

మ॥ జయశీలంబులు మాని కౌరవులు పాంచాలిన్ సభాసీమదు
ర్ణయులై కోకలు సొల్వఁగానపుడు కృష్ణా యన్నఁ దోడ్తోడన
క్షయచేలంబులొసంగు దైవము భవత్కారుణ్యసందృష్టి ద
ద్దయు నాపైఁ బ్రసరింజేయఁగదె సీతాకాంత రామప్రభో॥ ౧౧౪

మ॥ వనజాతేక్షణ భక్తవత్సల దయావారాశివిన్ డాసిగు
ప్పనసీవొప్పగనుప్ప తెప్పనగ యోర్పున్నేర్పు సంధిల్లఁజ
ల్లని మాపుల్ వెదచల్లకొల్లలిక చాల్ చాల్ నన్ను నీయఁగ్రీనం
దనుమాడ్కిం గనవయ్య వేగము సీతాకాంత రామప్రభో॥ ౧౧౫

శా॥ ఆశాపాశములూడ్చి మ్రొక్కెదను నీకత్యంతమశ్రాంతమో
కౌశేయాంబర యుష్మదర్పణముగా కాయోనయక్ శ్లోకమ
ట్లీశక్తిస్థితిగర్మములన్నడుపుదుజ శ్రీరామ ప్రార్థింతునో
దాశాస్యాంతక మమ్ముబ్రోవుము సీతాకాంత రామప్రభో॥ ౧౧౬

శా॥ జీవాధారము మాకు నీవనుచు రాజీవాక్షునిన్నిప్పుడీ
జీవాత్ముండు దలంచుఁ గావున దయాచిత్తుండవై వీని రా
జీవాకారసముద్ధరించు క్రియ యాయుం శీఘ్రింజె చర్చించుమా
దైవాగ్రేసర జాగుసేయకను సీతాకాంత రామప్రభో॥ ౧౧౭

శా॥ పాపవ్రాతము బాయఁ జెన్నఁడో భవత్పాదారవిందార్చనా
వ్యాపారంబు ఘటించు టెన్నఁడో మహావాత్సల్యతం నీవు నన్
జేపట్టే శుభకార్యమెన్నఁడో దయాచిత్తుండవై చెప్పవే
తాపధ్వాంతదినేశ నాకిపుడు సీతాకాంత రామప్రభో॥ ౧౧౮

మ॥ అజుఁడుం బుత్రుఁడు పౌత్రుఁడుం గరుడుఁడుకన్ హంసేందులిల్లాలు సిం
ధుజ సింహాసనముర్వి మిన్ను గొడుగుఁ దుగ్ధాబ్ధియుం గేహమున్
ద్విజరాడ్వాహము పాన్పు శేషుఁడు భటుల్ దేవాళి మీకో విరా
డ్ధ్వజ సర్వంబును నీవె భద్రగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౧౯

శా॥ ప్రజ్ఞాభూషణ రామ చారుకరుణాపాథోనిధీ రామస
ర్వజ్ఞప్రస్తుత నామ రామ శ్రితగీర్వాణద్రుమా రామ నా
యజ్ఞానంబును బాపి రామ మదభీష్టార్థంబులీ రామస
త్ప్రజ్ఞోద్ధారక రామ భద్రగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౨౦

శా॥ శ్రీరామా శరణంటి కావు సుజనశ్రేణీసుపర్వావనీ
జా రామా సిరులొప్ప కావు క్షితికన్యారత్న చేతోభిరా
మా రంజిల్లుము వచ్చి కావు జయ రామా నిత్యమున్ నన్ను స
త్కారుణ్యంబును జూపి భద్రగిరి సీతాకాంత రామప్రభో॥ ౧౨౧

శా॥ ఏనిన్నెప్పుడు పాహిపాహి ఫణిశాయీయంచు నేఁ గొల్చు నా
దీనాలాపములాలకింపవయయో దివ్యప్రబంధానుసం
ధానామ్నాయపరాయణాధ్వనులు విప్రావోపరాకేలవి
ద్యానాధాస్పృతపాదభద్రగిరిసీతాకాంతరామప్రభో॥ ౧౨౨

మ॥ సిరికిల్లైనదనీదు పేరురమొ; రాజీవోద్భవాండంబులన్
భరియింపంగలదీమహోదరమొ; శుంభత్కచ్ఛపస్వామివై
తరువందాల్చినదల్లమందరమొ; భద్రస్వాంతులౌ తాపసే
శ్వరులన్ మోహమునొందఁజేసినదియుష్మద్భికరాంచత్కళో
త్కరమేయన్నగనిన్ను నాతరమొసీతాకాంతరామప్రభో॥ ౧౨౩

మ॥ సిరిసీతాసతిగా స్వదాసులు ఘనశ్రీవైష్ణవుల్ గా మహా
విరజావాహిని గౌతమీనదియుగా విఖ్యాతవైకుంఠమున్
వరభద్రాద్రియుగా వసించి జగముల్ వాత్సల్యతన్బ్రోచు శ్రీ
తరుణీభర్తవు నీవె తథ్యముగ సీతాకాంతరామప్రభో॥ ౧౨౪

మ॥ ప్రమదస్వాంతముతో విదేహజనరాడ్బాలాసుమిత్రాగ్రపు
త్రిమరున్నందనసంయుతంబున శుభద్రిగ్రావకొమ్ముల పా
టిమహాగేహములందు నిల్చి శుభధాటిం భక్తకోటిం సదా
దమిరక్షించెడిస్వామివీవెసుమి సీతాకాంతరామప్రభో॥ ౧౨౫

మ॥ ఆఁరంబెట్టితి భట్టరార్యగురుపాదాంభోజముల్ నేనురం
జిలుచుందాల్చితి ఫాలసీమ లలితశ్రీదోర్ధ్వపుండ్రంబును
త్కలికన్నిమను లెన్ని బాహుఫలబాగాదాల్చితిన్నేదుమ
ద్రిలునీవాడకటాక్షముంచుతగ సీతాకాంతరామప్రభో॥ ౧౨౬

శా॥ మంచింజూపులమీరుచూడగను రామా నీయశఃకాంతసం
బ్రాంచన్మోదముతోడ నారతియు దేవా మీకు నర్పింతువ
ర్ణించన్ నూఱునునిర్వదెన్మిదిటఁ దండ్రీ నేఁడు శీతాంశుమి
త్రాంచల్లోచన, పద్యహారములు సీతాకాంతరామప్రభో॥ ౧౨౭

మ॥ జయరామాధవదంకితంబుగ గడున్ సద్భక్తిఁ జెప్పితిన్
గయిసేయాలించి గ్రహింపుమీశతకమున్ గోమాన్యలపాటీనల
పిర్యాసంజాతుఁడ శేషమంత్రిసుతుఁడన్ శ్రీవత్సగోత్రుండ శు
క్లయజుర్వేదిని గుర్వనాహ్వయకవిన్ త్వాదేశనీదాసుఁడన్
దయనన్నేలుము నెప్పుడొప్పుగను సీతాకాంత రామప్రభో॥ ౧౦౮

## నవరత్నమాల.

ఉ॥ శ్రీకరకంజగర్భశివజిష్ణుముఖామరచక్రవర్తిగా
రాపము దాప్తతారకముఖప్రభుశంఖరథాంగదగ్ధగ
త్నాకర శేషహంసగరుడానన కాంతిసమానకీర్తి శో
భాకర రామమూర్తి మనపాలఁగలండు విచారమేటికిన్॥ ౧

ఉ॥ అంధకదానవాంతకశరాసనశైలసురేంద్రుఁడున్ దయా
కంధుఁడు సత్యసంధుండు విఖండితవింశతిదుఃఖబంధుఁడున్
బంధితసింధుఁడున్ భవహిమాంబుజగోరుహబంధుఁడున్ జగ
ద్బంధుఁడు రామమూర్తి మనపాలఁగలండు విచారమేటికిన్॥ ౨

ఉ॥ ధాత్రిసుతాకళత్రుఁడు బుధస్తుతపాత్రుఁడు సచ్చరిత్రుఁడున్
మిత్రశశాంకనేత్రుఁడు నమిత్రకులాటవివీతిహోత్రుఁడుం
గోత్రపవిత్రుఁడుం లలితగోత్రభిమాపలగాత్రుఁడుం పురా
ట్పుత్రుఁడు రామమూర్తి మనపాలఁగలండు విచారమేటికిన్॥ 3

ఉ॥ లక్ష్మణసత్కటాక్షుఁడు సులాలితవక్షుఁడు రావణేచహా
ర్యక్షుఁడు గాధినందనమహాధ్వరరక్షుఁడు సర్వదేవతా
ధ్యక్షుఁడు సాధుబాంధవజనావనదక్షుఁడు పంకజాప్తభూ
పక్షుఁడు రామమూర్తి మనపాలఁగలండు విచారమేటికిన్॥ ౪

ఉ॥ దూషణశోషుఁడుం గలితదోషుఁడు భూభివిశేషుఁడు వ్యామ
శ్రీవేషుఁడు చారువేషుఁడు విశిష్టముఖాంబుజపూషుఁడున్ లస
ద్భూషుఁడు సంతతార్యజనపోషుఁడు మంజులసవ్యాగంఁటితో

ద్భాసుడు రామమూర్తి మనపాలగలండు విచార మేటికిన్॥ ౪
ఉ॥ శీలుడు కాంచనోజ్వలితచేలుడు పంక్తి రథాగ్రిభామినీ
బాలుడు విస్ఫురత్తిలక ఫాలుడు భవ్యగుణాలవాలుడుం
బాలివినాశఖేలుడు దినస్పతినీలసునీలుడున్ సుహృ
త్పాలుడు రామమూర్తి మనపాలగలండు విచార మేటికిన్॥ ౫
ఉ॥ మేరుసమానధీరుడు సమీరసుతాననపద్మసూరుడున్
చారుశరీరుడున్ శుభవిచారుడు శత్రువిదారుడున్ మహో
దారుడు వేదసారుడు సుతత్త్వవిహారుడు శూరుడున్ జగ
ద్భారుడు రామమూర్తి మనపాలగలండు విచార మేటికిన్॥ ౬
ఉ॥ వెన్నుడు చెన్నుడుం విజయవిష్ణుడు జిష్ణుడు చిన్నికృష్ణుడున్
పన్నగరాజతల్పుడు ప్రసన్నమహోదరుడున్ మహాత్ముడున్
సన్నుతము ప్రసన్నుడు లసద్ఘనవర్ణుడు సర్వభాగ్యసం
పన్నుడు రామమూర్తి మనపాలగలండు విచార మేటికిన్॥ ౭
ఉ॥ శ్రీసుతయున్ సుమిత్రిజుడు మారుతనందనసంయుతంబుగా
వాసిగ భద్రభూమిధరవాసుడు వైభవనంబు వేలుచున్
దాసులవాంఛితంబులు సదా దయసేయుచు సౌఖ్యమొప్పగా
భాసిలు రామమూర్తి మనపాలగలండు విచార మేటికిన్॥ ౮
సీ॥ వసుధలోం బఱంగు శ్రీవత్సగోత్రోద్భవుండై సూదిశాఖను నమరు నెవడు
మేటియగు కామాక్షలపాటివంశాంభోధిరాకాశశాంకు డై ప్రబలు నెవఁడు
శేషసన్మంత్రికి జేష్ఠ్యసూనుఁడై కవిరాజనంగఁ జెల్లుసును డెవండు
ధన్యాత్ముఁడగుచు సీతాకాంతశతకంబు మది జేసెనవరత్నమాల నెవడు
గీ॥ అట్టిగుర్వ్యాఖ్యకవిపుత్రుఁడై చెలంగు, నట్టిపట్టాభిరామదాసాఖ్యసుతుఁడు
ధాత్రి శ్రీరంగదాసు ముద్రిణ మొనర్చె, పరగ హరికృపనిధి భువిఁ బ్రబలు గాత॥

సర్వంసంపూర్ణము.

# మంగళహారతులశతకము.

శ్రీ సావిత్రీపత్త్రికాధిపురాలగు శ్రీమతి పులుగుర్త లక్ష్మీనరసమాంబగారిచే రచింపఁబడిన నూరు మంగళహారతులుగల ఈగ్రంథము చక్కని పెద్దఅక్షరములతో దళసరికాగితములపైన ముద్రింపించియున్నారము. మంచి ఎన్నికమట్లలో వ్రాయబడియున్నది. ఆర్మోనియముమీదను ఫిడేలుమీదను గాత్రముతోను పాడుకొనుటకు ప్రతిమంగళహారతికిని లక్షణయుక్తమైన స్వరము వేయబడియున్నది. సాధారణముగ గురువుతేకయె స్వయముగపాడుకొనుటకుగల అన్నివీలులతో దీనినిముద్రింపించినారము. 110 పుటలుగల పెద్దపుస్తకము.

వెల రు 0-8-0 లు.

ఈపుస్తకమె స్వరముతోగాక మంగళహారతులుమాత్రమె ముద్రింపంచినారము. వెల రు 0-4-0 లు.

శ్రీ

## సావిత్రి.

ఇది హిందూదేశస్త్రీలకు మహోపయోగమగునట్లుగా కాకినాడయందు శ్రీమతి పులుగుర్త లక్ష్మీనరసమాంబగారిచేఁ బ్రకటింపఁబడు మాసపత్త్రిక. ఈపత్త్రికయందు విద్యనేర్చుకొనుచున్న చిన్నబాలికలకును, విద్యావతులగుస్త్రీలకును, మఱియితరులకు నెల్లఱకు, నుపయోగమగువ్యాసములు, కీర్తనలు, పద్యగ్రంథములు, చారిత్రములు, పటములు మున్నగునవి ప్రచురింపఁబడుచుండును. సంవత్సరమునకు రు 1-0-0.

వలయువారు:—శ్రీ సావిత్రీ ముద్రాక్షరశాల, కాకినాడకు వ్రాసికొనిన బడయగలరు.

13244